# అభిమానం

### వంగల వేణుగోపాలాచార్య

శారద చురుక్కున చూసింది శాస్త్రి మొహంలోకి. ఆ చూపుల తూపుల లోంచి, వేలకొలది ప్రశ్న పరంపరలు శాస్త్రి గుండెలు దూసికొని, భావాన్ని మెదడుకెక్కించాయి దాంతో పాపం! అమాయికుడయిన శాస్త్రి దిగాలు పడిపోయాడు. తన మాటలో అభావం లేదన్న సంగతి విన్నవించుకుందా మనుకున్నాడు. కాని శారద క్షణంకిందటి స్నిగ్ధ మనోహర హాస విలాసిని కాదు ..బాణం గుచ్చుకున్న లేడిలా.. కుములుతూ... వేటకానిని చూసే జుగుప్సతో...శాస్త్రి నిరీక్షించే ఒక అపర శక్తి. కాదు కాదు. పరాశక్తి యింతటి ప్రళయం ముంచుకురావటానికి అసలు సంగతేమిటో తెలిసికునేముందు వారి యితిహాసం కొద్దిగా చవిచూడటం అవసరం.

శాస్త్రి అయినా తెలివితక్కువవాడా... కాదు. కాదు...తాతగారి పాండిత్యమంతా పేపర్లలో వెళ్ళబోసి, విశ్వవిద్యాలయంలో సంస్కృతపట్టభద్రుడయినాడు. కొంచెం కవిత్వధోరణి అబ్బిందేమో యిక బుద్ధికి హద్దు అంటూ లేకుండా పోయింది. యికపోతే శారదసంగతి.. భారతి, భాగవతాలు, అమ్మమ్మ అజమాయిషీకింద క్షుణ్ణంగా వల్లెవేసి.. వయసుతోపాటు ఏకైకపుత్రికా సహజలక్షణమయిన మొండితనం మూర్తీభవించిన మోహనాంగి అయినా శాస్త్రితో మాత్రం ఎన్నడూ తగూలాడలేదు. శాస్త్రిని చూడగానే శారద మొహం పద్మంలా వికసిస్తుంది. పగలల్లా, అయఃపిండంలాంటి కుమార సంభవాన్ని, కపికుమారులకి మరింత పీట ముడులతో అప్పగించి యిల్లుచేరే శాస్త్రికి, అనవరత దరహాస చంద్రికలతో వెలుగొందు శారద వదనారవిందం చూడగానే భావాలు గుర్రాలెక్కినట్టుండేది. వాటికి కళ్ళెం వేవి కావని చెప్పనక్కర్లేదనుకుంటాను. యీవిధంగా ముచ్చటకయినా కీచులాటెరుగని యీ దంపతుల మధ్య యీ తగవేమిటీ?...

నిద్రమంచం వదలగానే పనికట్టుకొని తనకి స్వాగత వచనాలు విన్పించిన నల్లపిల్లిని రకరకాలుగా తిట్టుకొంది శారద మొహం కడుక్కుంటూ. ఎంతయినా జాగ్రత్తగా ఉండాలనుకొందా నాడు. కాఫీ డికాషన్ గిన్నె పొయ్యిమీంచి దింపుతుంటే, దొడ్లోంచి శాస్త్రీ...వీధిలోంచి పాలవాడు ఒక్కసారి పిలిచారు. మనస్సు శాస్త్రివద్దకి పంపి, తను గ్లాసు తీసికెళ్లి పాలు పోయించుకొంది. యీలోగా మొహం తుడుచుకుంటూ శాస్త్రి పొయ్యి ముందు కూర్చున్నాడు

'మీరు మీ గదిలో కూచోండి...కాఫీ పట్టుకొస్తాను' అంది శారద సమాధానం చెప్పకుండా శాస్త్రి లేచి వెళ్ళిపోయ్యాడు.

అయిదునిమిషా లనంతరం, శుభ్రమయిన వెండిగ్లాసునిండా వేడి కాఫీపోసి, వయ్యారంగా పట్టుకొని, శాస్త్రి దగ్గరగా వచ్చింది శారద. అలా వచ్చే శారదని చూడగానే అతనిలోని కవికుమారుడు విజృంభించాడు. చేతిలోని పత్రిక బల్లమీదకి గిరవాటేసి, బిల్వమంగళుడి పోజులో నిలబడి, మోహన రాగంలో...

'బళిరా! స్వర్గమునుండి యీ భువికి ప్రాప్తంబైన దివ్యాప్సరో లలనా ముగ్ధ మనోహర ప్రణయలీలా...' అంటూ చెక్కిలి నొక్కాడు 'తెల్లవారిందీ' అంటూ శారద వెనక్కి వెళ్ళిపోయింది...మనసు ముందుకు లాగుతున్నా ... వెళ్లదన్న విషయం తెలిసినా ... దక్షిణ నాయకునిలా భయం తోపించాడు శాస్త్రి.

ఇద్దరూ కలిసి విలాసంగా నవ్వారు. మల్లెల జల్లులు కురిసినట్టు ... విరిజాజులు విరిసినట్టు...కలువలు వికసించినట్టు...సిరికెంపులు మెరిసినట్టు.

శారదచేతిలో కాఫీగ్లాసు అల్లాగే ఉంది.

'యిదిగో...విన్నారూ' అంది శారద.

'ఆ...' అన్నాడు శాస్త్రి

'ఏమిటి!' అంది శారద యింత మొహం చేసికొని.

'యిప్పుడు చెప్తావుగా'

'ఊహుఁ. మీరే చెప్పుకోవాలి' అంది శారద. మొహంలో ఒక నవ్యకాంతి వెలిగింది. వింతచూపులు తొంగిచూచాయి.

'బహుశా...కాంతగారు నిన్న ఒకపట్టు చీరకొని ఉంటారు' అన్నాడు కొంచెం సేపు ఆలోచించి.

'యిక బట్టలుతప్ప నాకు వేరే ఆలోచనే లేదనా' అంది శారద.

'మరయితే...రాధ మెడలో కాసులపేరు మహా చక్కగా ఉంది ఉండాలి మరి' అన్నాడు శ్రీరాములవారి ఫోటోవైపు చూస్తూ.

'నగలుతప్ప నాకు బతుకే లేదా' అంది శారద గొంతులో కొంచెం మార్పుంది

'అయితే విను.. యీరోజు రిలీజయే కొత్తసినిమా లేవీ లేవన్నాడు, గెలిచానన్న ధీమాగా... కాని శారద మొహం మాసి ఆగిపోయ్యాడు శాస్త్రి

'పోనీ...నువ్వు చెప్పరాదూ' అన్నాడు నవ్వుతూ

'అంతేలెండి ..అయితే బటలూ, లేకపోతే నగలూ కాదంటే సినిమాలు ..యింతకంటే మా బతుకులేంనోచుకుంటాయి'

యింతకంటే యింకా ఏంనోచుకోవాలో శాస్త్రికి యింకా తోచలేదు పాపం!... సంస్కృతంలో తను చదువుకొన్న అన్ని శృంగార కావ్యాలూ మననం చేస్తున్నాడు సుమండీ. ఊహు అయినా తట్టలేదా కోరిక ఎందుకయినా మంచిదని చదువుకున్న 'కథలన్నీ' సింహావలోకనం చేసినా సమాధానం దొరకలేదు చలంగారి స్త్రీ 'లో కొన్నంతా తిరగేసినా... శారదలాంటి విలాసవతి ఏం కోరుకుంటుందో దొరకలేదు

శారద దృష్టిలో శాస్త్రి కొయ్యబొమ్మలా నిలబడటం కనపడింది కాని అతని మనసులో జరిగే యీ సాహిత్య మథనం తెలియలేదు మగవాళ్ళెంతవాళ్లు! ... ఆడవాళ్ళకి కావలసింది అయితే బట్టలూ .. లేదంటే నగలూ... కాదంటే సినిమాలూనా ...అంతకుమించి ఏం కావాలో తోచలేదట. మగజాతిమీద ఆడవాళ్ళు రాసిన సాహిత్యాన్ని కసిగా మననం చేస్తోంది శారద

'అయితే యింతకీ మీకు తోచలేదన్నమాట' అంది శారద ఇక నిశ్చయంగా.

'శారదా . చెప్పు...నిజంగా నాకు జ్ఞాపకం రావటంలేదు' అన్నాడు శాస్త్రి బతిమాలుతూ.

'ఏమీ లేగు...యివాళ నా పుట్టిన రోజు' అంది శారద

'అల్లాగా...' అన్నాడు శాస్త్రి

అయ్యో అమాయకుగా...ఎంత పనిచేశావయ్యా ... ఆమాట...కాదు కాదు . ఆ మహా వర్తమానం వినగానే.. వంద ఎకరాలు కల్సినంత హడావిడో.. ఆరు బంగారు పాతరలు దొరికిన ఆందోళనో . ప్రమోషను వచ్చినంత ఆనందమో చివరకి ముష్టి అయిదు రూపాయిలు యింక్రిమెంటు కల్సిన ఆనందమో...అబ్బినట్టుగా, మొహం చాటంత చేసికొని.. కళ్లు రెండూ తేలవైచి, అంతటి మహద్భాగ్యం.. మహదవకాశం కల్పించినందుకు, కల్గినందుకు నీ ఆవిడని ఎంతయినా అభినందిస్తూ.. తాను . భార్యా జన్మదినోత్సవ సందర్భం పురస్క-

# బ్రదుకు విలువ

కొంచం వాలుగన్నా సూర్యుడింకా తేజస్సును విడనాడకుండా, భూమినంతనూ ఎండచే మండేటట్టు చేస్తూనే యున్నాడు. వేడిగాడ్పు వీస్తూ, అప్పటప్పట, చెమటెక్కిన శరీరాలను ఆరబెడుతూ, మలయానిలమా అన్నట్లు అనిపిస్తావుంది. కళ్ళకు కాంతి తీవ్రంగా వున్నా, మళ్ళీమళ్ళీ వీచే గాలికి వినోదవంతంగా కనబడసాగింది.

నడిచేరోడ్డు తార్రోడ్డు. ఉత్తి పాదానికి భగ్గుమంటుంది. కాని టైరుగల బళ్ళు 'టంచన్'గా పోగలవు ఆ బళ్ళల్లో జనం కూడా అంత 'టంచన్'గాను కూచోగలరు. వొంటెద్దుబండీ గిత్తకు నాడాలు వేడెక్కినా, గిట్టల మూలంగా చుర్రుమనదు కాబోసు, ఠీక బండి ఆలాంటిది పోతూవుంది. మరో మూట లబ్బి ఆగిఆగి, బరువు బుజంమార, నడుస్తూవున్నాడు, ఆ చెట్టు నీడ ఆ చెట్టునీడ అంచీలుగా జేసుకుంటూ.

కడచని రెండుమూడు మైళ్ళు ఆరోడ్డున నడిస్తే, ప్రక్కనో కంపెనీ! గిర్రున తిరిగే "గాలిచక్రం", ధగధగ మెఱిసే ఎలెక్ట్రిక్ స్తంభం, అతి శ్రద్ధగా అంటమోపిన ఆవురు గడ్డికప్పులు! ఆ ఆవరణలోగల కంజాయింపులు అన్నీ అందు పనిచేసేవాళ్లకు అనుకూలంగా అమర్చబడి వున్నాయి "క్యాంటీన్" నుండి "కిండర్ గార్డెన్" వఱకు మొదళ్ళు లోపలనుండి కనబడక పోయినా, పూలతీగల చివళ్లు పై కెగబ్రాకి ఎఱ్ఱపూవులతోనో, పసుపుపచ్చని పూవులతోనో విరాజిల్లుతూ వెలువడి వికసించి వుండేవి. ఎండైనా ఏ చెట్టూ ఇగురోసి, అంతో ఇంతో ఇంపు గొల్పుతూనేవుంది, పెరిగి పేదరిక మెడసినదానికిమల్లే, ఆ చుట్టుపట్లకంతకూ వెరగుకూరుస్తూ.

అన్నీ అతి సుభ్రంగా సునాయాసమిచ్చేవిగా కానవస్తాయి రెండు చక్రాల 'ట్రాలీ'లమీద పెద్దపెద్ద 'పేకేజీ'లు లాగబడి క్రమక్రమంగా లారీల కెత్తబడుతూవున్నాయి. ఆ చక్రాలు "షెడ్డు"లో గచ్చుమీద పోతూంటే డబడబా చప్పుడవుతూవున్నా కానటే మనుష్యులనిశ్శబ్దం!

అదంతా అలవాటుతో కూడుకొన్న పనిగా అగపిస్తుంది పనిఅంతా కాలపరిమితికిలోంగి, లాభదాయకంగా వుండడమనేది అక్కడే చూడగలము. ఆవరణలో మళ్లీ పోగవచ్చే యంత్రాలు లేవు బరువు అనిపించే 'గర్దర్సు' లేవు, గొడ్డళ్ళు లేవు.

ఒకషెడ్డులో ఒకగోడవద్ద ఒక మేజాబల్లమీద ఒక 'ట్రే' వుంది. ఆ 'ట్రే' ఎదుట నిలబడి ఒక నీరజాక్షి "గ్రేడింగు" కాబోలు నడుపుతూవుంది. చేసేపని కానరావడానికి ఆతట్టుకు చేతులు ముఖం పెట్టుకు పనిచేస్తూవుంది. ఈతట్టుకు కనిపించేవల్లా, సిగలో పువ్వులు, చెంగుచాటులు, చీర తెలుపు, వొయ్యారం, వొదుగూను.

ఒకదాన్ని మించి ఒకటి చిత్రంగా కనిపించుచున్నాయి ఆ కంపెనీ దైనిక కార్యకలాపంలో. వాని నన్నింటినీ చూడ్డానికప్పుడప్పుడు ప్రేక్షకులు వస్తూవుంటారు. ఆ ప్రేక్షకుల్లో ఆడవాళ్లు మగవాళ్ళు కూడా వుంటారుగాని, చూడవచ్చేవారు ముందుగా "కొనుగోలు ఉద్యోగస్థు"న కొక అనుజ్ఞాపత్ర మిమ్మని లేఖ వ్రాయాలి. ఆ అనుజ్ఞాపత్రమువచ్చినపిమ్మట ఆఆవరణలోకి ప్రవేశించి అందులోగల పరిశ్రమ ఫక్కీలన్నీ చూడవచ్చును. చాలా బందోబస్తుగా వుంటాయి అందలి 'రూల్సు' 'రిగ్యులేషన్సు'. ఎప్పుడైనా ఎవరైనా మూచేరో లేదో "స్ట్రాంగ్ రూమ్" అని ఒకటివుంది. "గోడ్రెజ్" 'మేక్'ది దాని గోడకు అమర్చి ఒక పెద్ద 'చర్చి' గంటలాంటి గంట వుంది. తలుపుకు ఇనుప కటకటాలు 'డబుల్ లాక్' అవి అన్నీ అమార్! మఱీన్నీ ఓ ప్రక్కను మట్టో గోడను అతి విడ్డూరపు చిహ్నాలు, "బంగాళా" అని ఓ పట్టె మంచం బొమ్మ, "ఆఫీసు" అని ఓ టేబిల్ బొమ్మ, "గారేజి" అని ఓ 'కార్' బొమ్మ-"ఎ" దాకా హెచ్చుతగ్గుల నమూనాలు, మఱీన్నీ మంచినీళ్ళ సీసా, తలసిన కుర్చీలు, 'ట్రే'లు, బోర్డులు డెస్కులు

కంపెనీ చూడ్డానికివచ్చిన ఓ మత్తకాశిని, కట్టడపు కాసులపేరు ఘుమ్మమనేలా తన తేనె గాజులచేతులతోటి సవరించుకుంటూ ఆ కార్మికయువతిని వెనకనుంచేపోల్చి "ఇలా చూడు! ఒసేవ్!" అంది అనేసరికి అది ముఖం ఇటు త్రిప్పుతూ శంఖాలతావళం సవరించుకుంటూ, "ఎందుకండీ!" అని "తంవరా!"అనిపోల్చి, "ఏం ఇలా వచ్చేరు?" అని అడిగింది, పనిలో తిరుగ నిమగ్నఅయి. "నీవిక్కడున్నావుటే? నీవు మా యింట్లో అంట్లు తోమేదానవుకాదుటే మొన్న మొన్నటిదాకా? ఎక్కడకో పోయావనుకున్నాను! ఈ పాగాను కంపెనీలో పనిక్కుదిరావా?"అని అడిగింది, అపయినుంచి వచ్చినయిల్లాలు. కార్మికాంగన "అంతా మఱో నిమిషముండి చెప్తాను. తమరియింట్లో అంట్లు తోమినన్నాళ్లు తమరు నే తోమిన అంట్లే చూశారుకాని నా మొహం చూచినారేకాదు. ఇప్పుడు చూడ బుద్ధయిందా?" అని అడిగింది.

అంతలో అయిదు అయిన ఘంట సాయంత్రం కొట్టారు కార్మికులు ప్రేక్షకులు అంతాకూడా ఆవరణ ఖాళీచేయాలి!

"నేను కారులో వచ్చాను. నీవున్నూ నా

(54-వ పేజీ చూడండి)

---

రించుకుని ఆవిడకి కొనబోయే వస్తువాహన సామగ్రినంతా ఓ దండకం చదివి వినిపించి, అత్తవారింటికి శుభాకాంక్షలు పంపి, బావమరుదులనోళ్లు తీపిచేయించి...ఎంత చెయ్యాలి . ఏంకథా ... జీవిత ప్రణయిని, వయ్యారంగా వచ్చి, వెండిగ్లాసులో కాఫీ, యివ్వబోతూ ... నువ్వు ఊహించుకోలేక పోయినా...తనే కొండదిగివచ్చి, 'యివాళ నా పుట్టిన రోజు' అంటే విని...ఏదో... యోగ వాలినట్టుగా.. 'అలాగా' అంటావుటయ్యా ... అర్భకుడా ... యిపుడయినా మించింది లేదు... మేలుకొని మహదానంద పడవయ్యా ... ఊహు ... శాస్త్రి కదులు తేగా.. శారదమొహంలోని కోపాన్ని, చంద్రబింబంలోని మసకతోనూ, వినీలాకాశంలోని కారు మేఘాలతోనూ ... ఎగిరే ముంగురుల్ని తుమ్మెద రెక్కలతోనూ ...ఎగిరే పమిటను దేవకన్య చెరగుతోనూ ...అసలు వ్యక్తిని కోపంతో నిలబడిన శకుంతలతోనూ...చివరకి, చేతిలో గ్లాసుతో సహా, గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్లకారదని మత్తగజేంద్రగామినితోనూ...చిత్రిస్తూ... ఊహిస్తూ...అసలతను యీ లోకంలోనే ఉంటేగా...తప్పెవరిదో నాకుమాత్రం ఏం తెలుసూ ...యిదండీ జరిగిన సంగతి! ★